ఘనంగా ఉగాది వేడుక

తెలుగు సంవత్సరాది ఉగాదిని నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పచ్చడిని తయారుచేసుకుని ఇంటిల్లిపాది స్వీకరించారు. గ్రామాల్లో ఎడ్లబండ్ల ప్రదర్శనలు ఉత్సాహంగా జరిగాయి.

– సాక్షి నెట్‌వర్క్


జుక్కల్‌లో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న భక్తులు


దోమకొండలోని మార్కండేయ మందిరంలో..


బాన్సువాడ రామాలయంలో..


భిక్కనూరులో..


పోసానిపేటలో..


రాజంపేటలో..


తాడ్వాయిలో హనుమాన్ ఆలయంలో పూజలు


ముత్యాల పోచమ్మ ఆలయంలో..


కామారెడ్డి పట్టణంలోని ఆర్యసమాజ్‌లో జెండావిష్కరణ


ఇబ్రహీంపేట్‌లో వేంకటేశ్వరాలయం వద్ద..


పిట్లం ఆర్య సమాజ్‌లో ఉగాది పచ్చడి పంపిణీ


ఎల్లారెడ్డి పట్టణంలోని పోచమ్మ ఆలయంలో..


కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లిలో పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకులు శశికాంత్‌శర్మ


మద్నూర్ లక్ష్మీనారాయణ ఆలయంలో పంచాంగ శ్రవణం


ఎల్లారెడ్డి పట్టణంలోని పద్మశాలి సంఘంలో యజ్ఞం


మద్నూర్‌లోని ఆర్యసమాజ్‌లో..


మాచారెడ్డిలో ఎడ్లబండ్ల ప్రదర్శన


బిచ్కుందలో ట్రాక్టర్లు..


భిక్కనూరులో ఎడ్లబండ్ల ప్రదర్శన


దోమకొండలో ఎడ్లబండ్లతో ఊరేగింపు


నస్రుల్లాబాద్‌లో..


లింగంపేటలోని మత్తడిపోచమ్మ ఆలయం వద్ద..


తాడ్వాయిలో..


దోమకొండలో చిన్నారుల ప్రదర్శన


బీబీపేటలో..


కొమలంచలో..


లింగాపూర్‌లో..


బీబీపేటలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో..

క్లుప్తంగా

జోరుగా ఉపాధి హామీ పనులు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : తాడ్వాయి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధిహామీ పనులు జోరుగా సాగుతున్నాయి. చెరువుల్లో ఉన్న మట్టిని తొలగించి ట్రాక్టర్లలో తమ పంటపొలాలకు తరలిస్తున్నారు. తాడ్వాయితో పాటు ఎండ్రియాల్, చిట్యాల, ఎర్రాపహాడ్, కృష్ణాజీవాడి తదితర గ్రామాలలో ఉన్న చెరువులలో పేరుకుపోయిన పూడిక మట్టిని తొలగిస్తున్నారు. మండలంలో 9,750 జాబ్‌కార్డులు ఉండగా 2,300 మంది కూలీలు పనిచేస్తున్నారు. ఎంపిడీవో సాజిద్ అలీ, ఏపీవో శృతి, టెక్నికల్ అసిస్టెంట్లు పనులను పరిశీలిస్తున్నారు.

ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డిలో ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఎన్‌ఎస్‌యూఐ 54వ ఆవిర్భావ ఉత్సవాలను పురస్కరించుకుని ఎన్‌ఎస్‌యూఐ సంఘం అధ్యక్షులు నాగం శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్మ సాయిబాబా, పట్టణ అధ్యక్షులు వినోద్‌గౌడ్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి



మద్నూర్(జుక్కల్) : బీజేపీ ఆధ్వర్యంలోనే దేశంలో అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు గంగారాం పేర్కొన్నారు. ఉగాది సందర్భంగా మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బీబీపాటిల్‌ను గెలిపించాలని పేర్కొంటూ ప్రచారం నిర్వహించారు.

ఆలయ భూముల కౌలుకు వేలం



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని ప్రసిద్ధి చెందిన లక్ష్మీనారాయణ ఆలయ భూములను మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ చాట్ల గోపాల్ తెలిపారు. లక్ష్మీనారాయణ ఆలయానికి చెందిన 7 ఎకరాల 26 గుంటల భూమి మద్నూర్ శివారులోని మూడు చోట్ల ఉందని ఆయన అన్నారు. ఆలయ భూములను రాజు, హన్మాండ్లు, సాయిలు ముగ్గురు వ్యక్తులు అధికంగా వేలం పాట పాడి ఆలయ భూములు కౌలు చేయడానికి ముందుకు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన మాజీ సర్పంచ్‌లు



రాజంపేట : కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో రాజంపేట మండలంలోని పలువురు సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు బీజేపీ పార్టీలో చేరారు. సీనియర్ నాయకులు యోగా రాంరెడ్డి, గుండారం గ్రామ మాజి సర్పంచ్ లక్ష్మణ్, సిద్దాపూర్ మాజీ సర్పంచ్ పి.సత్తయ్య, ఎల్లారెడ్డిపల్లి తండా మాజీ సర్పంచ్ జీవ్లా నాయక్, గుడితండా మాజీ సర్పంచ్ దేవిదాస్ బీజేపీలో చేరారు.

కిషన్‌రెడ్డి సమక్షంలో..



రామారెడ్డి : హైదరాబాద్‌లోని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం పోసానిపేట గ్రామానికి చెందిన నారెడ్డి మోహన్‌రెడ్డి బీజేపీ పార్టీలో చేరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పార్టీలో చేరిన నారెడ్డి మోహన్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపి బీబీపాటిల్, తానాజీరావు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం



కామారెడ్డి టౌన్ : ఎన్‌ఎస్‌యూఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఐరెని సందీప్ కేక్ కట్ చేశారు. 1971లో అప్పటి ప్రధాన ఇందిరాగాంధీ నేతృత్వంలో ఎన్‌ఎస్‌యూఐ ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భరత్, నాయకులు రాహుల్, సోఫియాన్ ఆకాష్, అలీం, ఫనింద్ర, యశ్వంత్, ఆనంద్, సాయినాథ్ పాల్గొన్నారు.

అంబలి, చలివేంద్రం ప్రారంభం



నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని మాగి గ్రామ గేటు వద్ద మీకోసం మేము సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం అంబలి, చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అభయాంజనేయ ఆలయ ధర్మకర్త మెంగారం శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో యువకులు శేఖర్, మైపాల్, లక్ష్మణ్, సాయిలు తదితరులు ఉన్నారు.

పీఆర్‌టీయూ తెలంగాణ కార్యాలయం వద్ద జెండావిష్కరణ



కామారెడ్డి అర్బన్ : పీఆర్‌టీయూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం కామారెడ్డి జిల్లా శాఖ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పీఆర్‌టీయూ తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఎన్నో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అయినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంబీర్ మనోహర్ రావు, జనపాల లక్ష్మీరాజం అన్నారు. సమన్వయ కర్త తుల రవీందర్, ప్రతినిధులు సురేందర్, లెనిన్, శ్రీధర్‌రావు, ఆనంద్, సూర్య పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం జెండాల ఆవిష్కరణ


బోర్లంలో జెండా ఆవిష్కరిస్తున్న ముదిరాజ్‌లు


కొక్కొండలో..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని కొక్కొండ గ్రామంలో ముదిరాజ్ సంఘం నాయకులు సంఘం జెండాను ఎగరవేశారు. ఉగాది పండగను పురస్కరించుకుని సంఘం నాయకులు గంగారాం ముదిరాజ్ సంఘం జెండాను ఎగరవేశారు.

బాన్సువాడ రూరల్ : ముదిరాజ్ కులస్తులు ఐకమత్యంతో ముందుకు సాగాలని బోర్లం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాదిరెడ్డి రమేశ్ అన్నారు. ఉగాది సందర్భంగా గ్రామంలోని ముదిరాజ్ సంఘ భవనం వద్ద ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. మంద సాయిలు, టీకుల రమేష్, పుట్టిశేఖర్, బోడ లక్ష్మణ్ తదితరులున్నారు.

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ, గాలీపూర్ గ్రామాల్లో మంగళవారం ముదిరాజ్‌లు జెండా అవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్‌లు గొట్టం నర్సింలు, గోర్గంటి రాములు, దుద్దు.కాశీరాం, కాశీనాథ్, గంగారాం, అంజయ్య, రాజేందర్ తదితరులు ఉన్నారు.


నర్వలో..

రామారెడ్డి : ఉగాది సందర్భంగా ముదిరాజ్ కులస్తుల జెండాను సంఘం భవనం ఎదుట మంగళవారం ఎగురా వేశారు. ఉగాది పచ్చడిని వితరణ చేసి పండుగ జరుపుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు గురిజకుంట స్వామి, మాజీ సర్పంచు సంజీవ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఉస్కే సాయిలు తదితరులున్నారు.

రామారెడ్డిలో..

పిట్లంలో..

అరాచకాలను ప్రశ్నిస్తే వేధించారు

మాట్లాడుతున్న కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భీంరెడ్డి

భిక్కనూరు : మండలంలో బీఆర్‌ఎస్ నేతలు చేసిన అరాచకాలను ప్రశ్నిస్తే తనపై అప్పటి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కేసులు పెట్టించాడని భిక్కనూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన భిక్కనూరులో ఎంపీపీ గాలిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, డీసీసీబీ డైరెక్టర్ కిష్టగౌడ్ తదితరులతో కలిసి మాట్లాడారు. తాను ఆర్మీలో 17ఏళ్ల పనిచేసి మండలంలో అరాచకాలను ఎదురించేందుకు కాంగ్రెస్‌లో చేరానన్నారు. అయితే అప్పటి ఎమ్మెల్యే ఎందరో కాంగ్రెస్ నాయకులపై అనవసరంగా కేసులు పెట్టించారన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో మండలంలో జరిగిన అవినీతి అక్రమాలు ఎక్కడ బయటపడతాయోనని బీఆర్‌ఎస్‌నేతలు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ సెల్ జిల్లా కన్వీనర్ చిట్టెడి సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు దుంపల మోహన్‌రెడ్డి,లింబాద్రి, మైపాల్ రెడ్డి, నీల అంజయ్య, శ్రీనివాస్, స్వామి ఉన్నారు.

ఆధ్యాత్మికం

సీతారాముల కల్యాణానికి ముహూర్తం ఖరారు

బీబీపేట : మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు మంగళవారం నిర్వహించిన సమావేశంలో సీతారాముల కల్యాణ మహోత్సవ పత్రికను పెట్టుకున్నారు. ఈ నెల 17వ తేదీన ఉదయం ముహూర్తం ఖరారు చేశారు. ఈ కల్యాణ మహోత్సవానికి ప్రతిఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

మైనార్టీలకు రిజర్వేషన్ ఘనత కాంగ్రెస్‌దే..

ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాసుల బాలరాజు

బాన్సువాడ రూరల్: ముస్లింలలో వెనుగబడిన వర్గాలకు 4శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. మంగళవారం ఆయన బాన్సువాడ పట్టణంలో ఇస్లాంపుర నూర్ మసీద్‌లో ముస్లింలకు ఇఫ్తార్ ఇచ్చి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు అన్ని వర్గాలతో సమానంగా సముచిత స్థానం కల్పించి వారి అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖాలేక్, అసద్ బిన్ మోసీన్, షేఖ్ అజీమ్, రయిస్, ఇమామ్ మహబూబ్ ఆలం, సదర్ నహీం, బషీర్, రఫీ, సలీం షోయబ్, జమాల్, సయ్యద్, రఫీక్ పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్ : రంజాన్‌ను ముస్లింలు ఆనందంగా జరుపుకోవాలని రెడ్‌క్రాస్ సొసైటీ బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు కమటాల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి బోర్లం ముస్లిం యువకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌కు హాజరై మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సతీష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మన్నె విఠల్, గ్రామపెద్దలు పర్వంరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, మన్నె రమేష్, సాయిలు, వేణుగోపాల్‌రెడ్డి, సత్యం, భూమేష్, బస్వయ్య, ముస్లీం యువకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

గాలిదుమారంతో విద్యుత్ పరికరాలు ధ్వంసం

భిక్కనూరు : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం అర్ధరాత్రి వరకు వీచిన గాలి దుమారానికి విద్యుత్ పరికరాలు పలువురిని పూర్తిగా చెడిపోయాయి. గాలి దుమారానికి తోడు పెద్ద ఎత్తున ఆకాశంలో పిడుగుపాటుకు భారీ శబ్దం రాగా విద్యుత్ బల్బులు, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, టీవీలు, మిక్సీలు కాలిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురయ్యారు.

కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడికి సన్మానం

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడు బొడ్ల రాజును ఘనంగా సన్మానించారు.

కాంగ్రెస్ పార్టీ సమావేశం

బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలోని బండయప్ప ఫంక్షన్ హాల్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ సమావేశం ఉందని అధ్యక్షుడు దర్పల్ గంగాధర్ తెలిపారు. ఈ సంమావేశం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అధ్యక్షతన జరుగుతుంది. ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, ప్రభుత్వ సలహదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ వస్తున్నారని తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
బాన్సువాడ: యం. మధుసూధన్ : 9951027699
ఎల్లారెడ్డి: డి. యల్. ఎన్. గౌడ్ : 6300453108
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899